
కథ

# వ్యాపార వ్యూగం



**ముదిగంటి సుజాతారెడ్డి**

“గీ పోరి జేయబట్టి శాన కష్టాలొచ్చిపడ్తున్నయి. ఏ బేరం సరిగ్గ జర్గుతలేదు. ఏం జెయ్యాలో చెప్పుండ్రి” ఎడమచేతిలో విస్కీ గ్లాసుంది. కుడిచేయి అరచేతితో పటపటా నొసటి మీద కొట్టుకున్నాడు చెన్నయ్య.

“అంత కష్టమేమొచ్చిందయ్య నీకు! సారా బేరాలు బాగనే నడుస్తున్నయి గద! మా లెక్క లుక్సాన్‌ల పోత లేవు. లాభాల్లోనే వున్నావు. ఖాళీ బీరు సీసాలన్నీ కొనుక్కొని సారా నింపి అమ్ముతున్నవంట. పోలీసులు పట్టుకుంటె” పెద్దగా నవ్వాడు గుర్నాథం.

“నీకేమన్నా పిచ్చా! ఎక్కడ్నుంచి పోగుజేస్తవో తెల్వదు గిసొంటి సమాచారాలు. సారా అమ్ముడుపోక నేను చస్తుంటే నీకేమొ శాన సంబురంగ వున్నది. కల్లు బేరం బాగనే నడుస్తున్నట్లున్నది. గంతేనా?” గ్లాసునిండా వున్న విస్కీని సగంవరకు ఒక్కసారే నోట్లో పోసుకున్నాడు చెన్నయ్య. అతని మాటల్లో వెటకారం ధ్వనించింది. అది అక్కడ ఎవరూ గుర్తించినట్లు లేదు.

“గదేంది మెల్లెగ తాగరాదు!” నవ్వాడు మళ్లా గుర్నాథం. కాని వెంటనే అతని ముఖం గంభీరమైంది.

"నేను గిట్ల నవ్వుతున్నగాని కల్లు గీసుడు కాంట్రాక్టు తీసుకున్న కాన్నుంచి ఏం లాభపడ్డనని! నలుగురి పేర్లు బెట్టి సహకారమంట పేరు బెట్టి తాటి చెట్లు పట్టిన లచ్చులు కర్సువెట్టి ఇంక మీదంగ ఆనికి ఈనికి లచ్చులు తినిపిచ్చిన్న? లచ్చులే, అంత లచ్చుల్లనే వామ్లా, కాని ఏం లాభం ఒచ్చింది గిందనుక? అంత లుక్సానే" చేతిలోని విస్కీగ్లాసు వైపు తదేకంగా చూస్తుండిపోయాడు గుర్నాథం.

"గట్ల చిన్నబోతవేందే గుర్వన్న! అమ్ముడుపోందే ఖతర్నాక్ మందులేసి నీళ్లు బోసి కల్లు తయ్యారు జేయిస్తున్నవ?" గుర్నాథంవైపు పరిశీలనగా చూశాడు భిక్షపతి.

గుర్నాథం మనసులో తిక్క బుట్టింది. గాని పైకి చిరునవ్వు నవ్వాడు. "ఛీ! పాడుగాను. ఒట్టే! వున్న కల్లు అమ్ముడుపోక నేను చస్తుంటే మందుల్తోటి కల్లు అంటవ్ ఏంది భిక్షపతీ!" గుర్నాథం కోపం బాధలను కలిపాడు గొంతులో.

"ఆఁ... గట్లనే ఏడుస్తవ్! సూడు మందుకల్లు అమ్మి అమ్మి ఎన్నడో జైలుకు పోతవ్! జాగర్తగుండు!" భిక్షపతి ముందల ప్లేట్లో వున్న వేరుశనగ పలుకులు తీసి నోట్లో వేసుకున్నాడు. అతని విస్కీ గ్లాసు టేబిల్ మీదనే వుంది.


"భిక్షపతీ! నువ్వు నాకు ఏ జల్మల శత్రువో తెల్వదు గాని నా ఎంట బడ్తవ్. కొంచెం శెప్పు! కల్లు ఏడ అమ్ముడుపోతంది. ఊర్లె రెండు కల్లు కాంపౌండ్లు ఎన్కవుండి నడిపిస్తున్న గద. కల్లు ఏడ అమ్ముడుపోతున్నది. గా వాడల గుడిసెల నడుమ పెడ్తె బాగుంటుదని నా బామ్మర్దితోటి నడిపిస్తున్నన! గక్కడె నుక్సానే! పూరాగా నుక్సానైకూసున్న" గుర్నాథం రంధితో గ్లాసెత్తి విస్కీ నోట్లో పోసుకున్నాడు. అతని కండ్లల్లో చాలా విచారం కన్పించింది. ఇంకాస్త కదిలిస్తే ఏడుస్తాడేమో అన్నట్లుగా వున్నాడు.

కాస్సేపు అందరూ నిశ్శబ్దమై పోయారు.

"గదే గద నేను చెప్తున్నది! సారా పోత లేదాయె. కల్లు పోతలేదాయె" చెన్నయ్య పూర్తి చెయ్యకముందే భిక్షపతి అందుకున్నాడు.

"గుర్వన్న! నీ ఏడ్పు ఎట్లున్నదో. నా ఏడ్పు గట్లనే వున్నది. గుట్క పొట్లాలు సప్లయిజేస్తున్న గద! పాన్ దుకాణపోల్లందరు ఒక్కటే మొత్తుకుంటున్నరు. సాబ్! గుట్కాలు అడిగే దిక్కులేదు. పోరలడుగుత లేరు. పెద్దలడుగుత లేరు అని ఏడుస్తున్నారు. గంతే గాదు పాన్ బీడి సిగరెట్లు సుత బేరం పూరాగా పడిపోయిందంటని అంటున్నరు. గుట్కాల తోటి లక్షలు వస్తయని పెట్టుబడి పెడ్తే పెట్టుబడి అంత బొందలకే పోయేటట్లుంది యీ యేడు' భిక్షపతి గుప్పిటి నిండా వేరుశనగ పలుకులు తీసుకుని బుక్కిండు.

"ఇగ మీ వ్యాపారమే గట్లుంటె నా ముచ్చటేం జెప్పాలె! నా లుక్సాన్ గురించి ఎవలకు చెప్పుకోను. విస్కీ రమ్ము ఏదీ అమ్ముడుపోతా లేదు. ఏడు లక్షలు పెట్టి దుకాణం లైసెన్స్ సంపాయించిన్నా. మీదు నుంచి ఎన్ని లక్షలు ఖర్చుపెట్టిన్నో లెక్కే లేదు. లక్షలు పెట్టి మాల్ తెప్పిచ్చిన . కాని దుకాణంల ఎట్ల పెట్టిన సీసాలు గట్లనే వుంటున్నయి. పోరలకు జీతాలిచ్చుడు. దుకాణం కిరాయి, కరెంటు బిల్లులు కర్సులు నడుస్తనే వున్నయి. గాని పైన ఆమ్దాని లేదు!" తన బాధను చెప్పుకున్నాడు యాదవరెడ్డి.





"రెడ్డీ! విస్కీ రమ్ములతోటి సారా గుడంబాలను కూడ అమ్ముకుంట నువ్వు బేరం బాగానే చేసుకుంటున్నవనుకున్న!" ఆశ్చర్యపోయాడు గుర్నాథం.

"పెట్టిన పైస ఎట్లా ఎల్లాలని నేను మిడుకుతుంటె నీకు నువ్వు దప్ప అందరూ సుఖంగనే వున్నట్లు కనిస్తరు!" యాదవరెడ్డి ఏడ్పేదే తక్కువగా వుంది. బాటిల్ నుంచి గ్లాసులోకి వీస్కీ పోసుకుని అక్కడే వున్న చెంబులోని నీళ్లను విస్కీలో కలుపుకొని కొంచెం తాగాడు యాదవరెడ్డి. అతనికి విస్కీలో సోడా కన్నా నీళ్లు పోసుకుంటేనే ఎక్కువ కిక్ ఇస్తుంది.


"ఏం కాలమొచ్చిందో! మనుషులంతా గింత సొచ్చమైపోయింద్రు" విచారంగా అన్నాడు గుర్నాథం. అందరు ఒక్క గ్లాసు తాగితే అతడు రెండు గ్లాసులు తాగాడు. మూడో గ్లాసు నింపుకున్నాడు.


"మరీ! గంత జల్ది జల్ది తాగకు గుర్వన్న!" అన్నాడు భిక్షపతి అతని మీద సానుభూతిని చూపుతున్నట్లుగా. గుర్నాథం ఎంత తాగినా నిషా రాదని అందరికీ తెలుసు. అదే భిక్షపతి ఒక గ్లాసు తాగాడో లేదో సోయి తప్పిపోతాడు. అందుకు అతను ప్లేట్లలో వున్న వేరుశనగ పలుకులు వగైరా

## జోరుగా హుషారుగా షి'కారు'!

ఇటీవల పారిస్‌లో సరికొత్త కాన్సెప్తుతో 'ఎలిప్సి' అనే కారును రేనాల్ట్ వారు ప్రవేశపెట్టారు. ఈ కారు చూడ్డానికి మామూలు కారులాగే కనిపిస్తుంది కాని ఇందులో బోలెడు సౌకర్యం ఉంది. దూరప్రయాణం చేసేటపుడు అలసటకు గురైతే ఎక్కడైనా కారును పక్కకు ఆపుకుని హాయిగా సుఖించవచ్చు. దీని ప్రత్యేకత ఏమంటే ఇందులో సీటు కూర్చోడానికి అవసరమైతే కాళ్లుచాచి పడుకునేటట్లు ఏర్పాటుచేశారు. అంతేకాకుండా కారుకున్న రెండు పెద్దడోర్లు ఓపెన్ చేస్తే చిన్నసైజు గదిలా ఉంటుంది. అంటే ఈ కారులో ఎంత దూరం ప్రయాణించినా కాసేపు అలసట తీర్చుకోవచ్చన్నమాట! పాట్రిక్ లిక్కుమర్ అనే ఇండస్ట్రియల్ డిజైనర్ దీన్ని రూపొందించారు.

జె.





## ఛా, అలాగా?

"మేమిద్దరం తెలుగు వాళ్లమే!" అంటున్నాడు రామ్‌గోపాల్‌వర్మ. ఇప్పుడీ సంగతెందుకంటే, రామూ, తన తరువాతి చిత్రం 'భూత్' కోసం మేడమ్ రేఖను తీసుకున్న సంగతి అందరికీ తెలిసిందే కదా! సెట్ల మీద రామూ, రేఖ ఇద్దరూ తమ మాతృభాషైన తెలుగులో పనిపిట్టల్లా తెగ కబుర్లు చెప్పేసుకుంటున్నారట నవ్వుతూ. పైగా, "మరెవ్వరూ నేనూ, మేడమ్ మాట్లాడుకుంటున్న దేమిటో తెలుసుకోలేరు కదా! అందుకనే తెలుగులో మాట్లాడుకుంటున్నాం" అంటున్నాట్ట నవ్వుతూ రామూ. అవును, రామూ, రేఖను 'మేడమ్' అనే పిలుస్తాట్ట. బావుంది.

ఎస్.

బుక్కుతుంటాడు.

తాగేవాళ్లు ముఖ్యంగా గుర్నాథం గ్లాసుపైన గ్లాసు తాగుతున్నాడే అని అతనికి బాధగా వుంటుంది.

"పోనీయ్ భిక్షపతి! గుర్నాథాన్ని తాగనీ. పాపం! అయిన అతనికి నిషా రాదు గద. తిప్పలేం లేదు" యాదవరెడ్డి గుర్నాథం బాధను అర్థం చేసుకున్నట్లుగా సానుభూతితో అన్నాడు.

"సరే గదంత పోనియ్యండ్రి! అసలు సంగతికి రాండ్రి. గా పోరి సంగతేం జేద్దామో ఆలోచించుండ్రి!" చెన్నయ్య మిగతా సగం గ్లాసు నోట్లో కుమ్మరించుకున్నాడు. అతనికి కొద్దికొద్దిగా తాగడం ఇష్టంలేదు. ఒక్కసారే సగం గ్లాసు తాగితేనే తాగినట్లుగా వుంటుంది అతనికి.

"ఎవరా పోరి? ఇంతకు ఏంజేస్తున్నదా పోరి?" అడిగాడు గుర్నాథం అందరి తరఫున. అందరి ముఖాలు కుతూహలాన్ని పూసుకొని చెన్నయ్య వైపు తిరిగాయి.

"మన బేరాలన్నీ పడిపోయేటందుకు గా పోరినే మూలకారణం!"

"అంతగనం ఏం జేస్తున్నది గా పోరి?" అందరి మనస్సుల్లో ఒకటే ప్రశ్న.

"పోరి! పోరి! అంటున్నవ్. ఎవరా పోరి" అడిగాడు రెడ్డి.

"పులి మాధవి!" చెన్నయ్య ప్రకటించాడు పేరు.

"గా గింతంత పోరా! మన వ్యాపారానికెట్లు అడ్డం వస్తుందబ్బ! సమఝయిత లేదు" భిక్షపతి నోట్లో వేరుశనగ పలుకులను నమలడం ఆపాడు కాస్సేపు.

"గదేనయ్యా! సమఝయ్యేటట్లు చెప్పేటందుకే పిల్చిన మిమ్మల్ని గిక్కడికి. గా పోరి పాటలు పాడ్తది" చెన్నయ్య మాటలు విని మిగిలిన ముగ్గురు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. "గా పోరికి పిచ్చి లేశిందా! గా పోరి పాటలు పాడితే మన బేరాలు పడిపోవుడేంది!" అర్థం కాలేదు వాళ్లకు. కనుగడ్లు వెళ్లబెట్టి ఒకరి మొఖాలు ఒకరు చూసుకున్నారు.

"అసలు ముచ్చటేందో జల్దీ చెప్పవయ్యా గా పోరి ఏం జేస్తున్నది? బెత్తెడంతలేని గా ఆడపోరి మనకెట్ల లుక్సాన్ జేస్తుందో విప్పి చెప్పరాదు?" అందరికీ అసలు విషయమేందో తెలుసుకోవాలని తొందరగా వుంది. అందరి తరఫున రెడ్డి అడిగాడు.

"గా పోరి గదే పులి మాధవి! నిజంగనే పులి అనుకోండి. పాటలు కడ్తది. కైతలల్లుతది. పాడ్తది! గా పొల్ల పాడిందంటె చెవులు రిక్కిచ్చి వింటరు అందరు. జనం ఊగిపోతరు. ఎట్ల జెప్తె గట్ల జేస్తరు. గుట్కలు తినకుండ్రి క్యాన్సరు వస్తది అని చెప్తది. కల్లు సారా తాగకుండ్రి. విస్కీరమ్ములు ముట్టకుండ్రి. గివి తాగితే మీ ఇల్లు మీ ఒళ్లు గుల్లయితదని పాటలు పాడకుంట ముద్దుగ జెప్తది. గా పోరికి గంత ధైర్యం ఎక్కడ్నుంచి వచ్చిందో తెల్వదు గని గంట గొట్టిన లెక్క బోధిస్తది అందరికి. గా పోరి గొంతుల ఏం మహిమ వుందో మనకెరుక లేదు. గా పోరి ఐదడుగులే బక్కంగ వుంటది గని నోరు విప్పి పాడిందంటె జనం బొమ్మల్లెక్క అయిపోతరు. ఏం జేయమంటె గదే జేస్తరు" చెన్నయ్య మాటలమధ్యలో అందుకున్నాడు భిక్షపతి.

"గట్లయితే గా పిల్ల ఎలక్షన్ల మీటింగుల పార్టీవోల్లకు బాగ పనికొస్తది" కిసుక్కున నవ్వాడు భిక్షపతి.

అందరూ అసందర్భానికి కోపంగా చూశారు అతని ముఖంలో.

"ఆఁ... అయితే గా పోరి లోపల ఏం మాయమంత్రం వుందో తెల్వదు. కనికట్టు విద్య ఏముందో ఎర్కయిత లేదుగా జనమంత ఏదీ ముట్టలేరంటె నమ్ముండ్రి. గా పోరి నోరెత్తిందంటె ఎంత దూరమైన ఖన్నుమని వినిపిస్తది. ఎంత బాగ రాగం తీసి పాడ్తదంటె జనం గా పొల్ల ముంగల్నుంచి లేవరు. వినుకుంటనే కూసుంటరు అయిపోయిందనుక అర్ధరాత్రయినా సరే! గా పోరికి సుత యాష్ట అన్నది లేదు. అలసటన్నది లేదు. దాని పనే అది. పాటలు పాడి జనానికి కల్లు తాగొద్దు సారా తాగొద్దు విస్కీముట్టొద్దు గుట్కా తినొద్దు అని చెప్తది. అగో! గా పోరి పాటలు వినే ఎవరూ ఏదీ ముట్టలేరు. ఇగ గట్ల మన కల్లుసారా గుడంబా విస్కీ గుట్కాలు ఏవీ అమ్ముడుపోతలేవు. మన వ్యాపారం దినదినానికి పడిపోతున్నది! ఊరు ఊరు వాడ వాడకు తిరిగి గా పులి మాధవి గట్ల పనివట్టుకొని ప్రచారం చేస్తున్నది. ఇగ మన అమ్మకాలు మునుపటి లెక్క జరగమంటె ఎట్ల జర్గుతయి చెప్పుండ్రి. గా పోరి కాలికి గజ్జె కట్టి చేతిలో రంగు దస్తీ పట్టుకొని గిరగిర తిర్గుతూ పాట పాడిందంటె గుడిల గంట కొట్టినట్లె! జనం జగమంత మర్చిపోయి నాదసారం విన్న పాముల్లెక్క ఎట్ల జేయమంటె గట్ల జేస్తున్రు. జనం పూరాగా మారిపోయిండ్రు. కల్లు సారా విస్కీ గుట్కాల జోలికే వస్తలేరు! గదీ కత!" చెన్నయ్య అందరివైపు చూశాడు.

"గా పోరి గింత కత నడుపుతున్నదని మా కెరుకే లేదు. ఏదో పాటలు పాడుతున్నది పులి మాధవి అని విన్నం గాని గింత కత

అయితున్నదని తెల్వదు!" ఆశ్చర్యపోయారు అందరూ. అంది మనస్సుల్లో అదే మాట! నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ "ఇప్పుడేం జేయాల్నో చెప్పు చెన్నయ్యా!" అన్నాడు గుర్నాథం మరో గ్లాసు విస్కీ నింపుకుంటూ.

భిక్షపతి దబదబ పళ్లెంలోంచి వేరుశనగ పలుకులు తీసుకొని నోట్లో పోసుకున్నాడు.

యాదగిరిరెడ్డి చెంబులోని నీళ్లను కాస్త ఎక్కువగానే గ్లాసులోకి వంచుకున్నాడు.

చెన్నయ్య ఒక సగం గ్లాసు విస్కీ నోట్లో పోసుకున్నాడు.

"ఏం జేయాల్నో అనే గద మిమ్ముల పిల్చిన" అన్నాడు.

"గా పోరిని బెదిరిచ్చాలె. అంతే మల్ల గీ వీటి జోలికి రాకుంట చెయ్యాలె" అన్నాడు భిక్షపతి.

"పోరికున్న పొరెయ్య. ఎంత పని జేస్తున్నది. గింతంత పోరి గింత పెద్దయుద్ధం జేస్తున్నదన్నమాట! దాన్ని మల్ల గొంతెత్తకుంట జేయాలె" కసిగా అన్నాడు గుర్నాథం.

"అది గొంతెత్తకుంట ముఖంమీద గొంతుల యాసిడ్ పోస్తే పీడపోతది" అన్నాడు రెడ్డి సాలోచనగా.

"ఆఁ... ఆఁ... చెప్పేవన్ని బాగనే వున్నయి. గాని మల్ల ఇసోంటి అవతారం మల్ల ఎవ రూ ఎత్తకుంట చూసుకోవాలె. అదేందో పురాణం బావనోడు కత చెప్తడు చూడు రాక్షసుని బొట్టు నేల మీదగ బడితే మల్లా రాక్షసుడు పుట్టుకొస్తడని గట్ల గీపోరి నోరు బందయితె మల్లో నూరు గొంతులు లేవకుంట చూసుకోవాలె. తెల్సిందా? గట్ల పకడ్‌బందీగ పోరిని ఖతం చేయాలె. ఎరుకైందా?" చెన్నయ్య యీసారి గ్లాసు నిండా వున్న విస్కీని మొత్తం గొంతులో కుమ్మరించుకున్నాడు.

"ఏం జెయ్యాలంటవ్? ఎట్ల జెయ్యాలంటవ్? చెన్నయ్యా! నువ్వే జెప్పు" కండ్లు చికిలించాడు.


"నేనో ఉపాయం జూసిన. గీ పని మనం చెయ్యొద్దు. చేసెటోల్లకు అప్పగించాలె. మన పేరు ఎంత మాత్రం బయటికి పొక్కకుంట చూస్కోవాలె గట్ల పని ఖతం చేసెటోల్లనె చూసిన. కాని పైన కర్సయితది బాగనే" చెన్నయ్య అందరి కండ్లలోకి చూసాడు.

"పైసదేముంది పని గావాలె గాని. అందరం కలిసే భరిస్తం. నువ్వు పైన కోసం ఎన్కముందాడకు. మన నోట్లె దుమ్ము గొడ్తున్న గా పోరి దుమ్ముల గలువాలె గంతే" గుర్నాథం గొంతు కసిగా వుంది.

"సరే! ఇగ నేను చూసుకుంటగా పోరి పని" చెన్నయ్య కండ్లు మెరిసాయి.

పులి మాధవి బక్కగా అంత పొడుగూ అంత

*మసక వెన్నెల్లో నల్లగా వున్న బండరాళ్లు వెనుకనుంచి నలుగురు మనుషులు మెరుపుల్లా దూసుకవచ్చారు. వాళ్ల నటకాయించారు. నలుగురి చేతుల్లో తల్వార్లు. మసక వెన్నెల్లో తెల్లనాగుల్లా. ముందు మాధవి! వెనుక యువకులు! వచ్చినవాళ్లు పిడుగుల్లా శంకరం ఇద్దరు యువకుల మీద పడ్డారు. వాళ్లను అక్కడిక్కడే నరికేసారు.*



పొట్టి కాకుండ వుంటుంది. భోనగిరిలో గాని చుట్టుపక్కల ఊర్లల్లో గాని ప్రతిరోజూ మీటింగు పెట్టి పాటలు పాడందే నిద్రపోదు. సారా వ్యతిరేకోద్యమం స్త్రీలు నడిపింది ఎంతవరకు సఫలమైందో చెప్పలేము గాని పులి మాధవి ఒక్కతె కల్లు సారా విస్కీ గుట్కాలు వీటికి జనం అలవాటు కావద్దని వాటిని ముట్టవద్దని వాటికి దూరంగ వుండాలని చేసే ఒంటరి పోరాటం మాత్రం ఆ మండలంలో బాగా విజయవంతమైంది. ఖంగుమని పాడే పులి మాధవి గొంతు వినడానికి జనం ఎవరూ పిలిచే అక్కర్లేకుండానే గుమికూడుతారు. ఒక కాలికి మాత్రమే గజ్జెలు కట్టుకొని అడుగులు లేస్తూ గిరగిర తిరుగుతూ పులిమాధవి గొంతెత్తి కల్లు తాగొద్దని చెప్పిందంటె జనం వాటిని వేటిని ముట్టుకోవడం లేదు. పులి మాధవి నిజంగా పులియేరా అని జనం ఆశ్చర్యపోతుంటారు. పులి మాధవి ప్రచారంతో ఆ ప్రాంతంలో కల్లు సారా దుకాణాలు విస్కీ షాపులు బందు అయ్యే ప్రమాదం ఏర్పడ్డది. గుట్కా పొట్లాలు పాన్ దుకాణాల్లో అట్లాగే వేళ్లాడుతూ వున్నాయి కొనే దిక్కులేక. పులి మాధవి కాలి గజ్జెలు గలగల మోగించుకుంటూ చేతిలోని దస్తీ తిప్పుతూ పాడిందంటె జనానికి ఇగ కల్లు తాగబుద్ధి కాదు. సారా విస్కీలు ముట్టబుద్ధి కాదు. గుట్కాల మీదికి మనస్సు గుంజదు.

"గీ పోరి గొంతుల ఏం మాయవుందో గాని మన మొగోల్లు మాత్రం సుద్రాయిస్తుండ్రు" అని ఆడవాళ్లంతా ఒకటే సంబురం. పులిమాధవి వాళ్లకు దేవత అయింది.

పులి మాధవి ఆ రోజు భోనగిరికి నాలుగు కిలోమీటర్లు దూరం వున్న నాగారం పోతున్నానని తల్లికి చెప్పింది. మాధవికి ఇంట్లో తల్లి ఇద్దరు పిల్లలు తప్ప ఎవరూ లేరు. మాధవి భర్త తాగి తాగి టీబీ రోగంతో చనిపోయాడు. భర్త తాగుబోతై పని చేయక తాను సంపాదించింది గుంజుకొని తాగుతే ఇద్దరు పిల్లతో తను పడిన కష్టాలు మాధవిలో గాయాలయినయి. ఆ గాయాలతోనే మాధవి ఈ భూమ్మీద ఏ మొగోడు తాగుడుకు బానిస కాకుంట చేయాలె అని శపథం పట్టింది మాధవి. అందుకే పనిగట్టుకొని ప్రచారానికి పూనుకుంది. అదే ఆమెకు ఉద్యోగం అయింది. మాధవిని నాగారం యువకులు పిల్చారు. అందుకే అక్కడ ప్రోగ్రాం ఇయ్యాలని బయలుదేరింది మాధవి. ఆమె కాలు కదిపిందో లేదో...

"బేగిరం రా బిడ్డా!" అంది తల్లి. ఎన్నడూ ఆ విధంగా అనదు. కాని ఎందుకో ఆరోజు మాటలు ఆమె నోటి నుంచి వచ్చాయి.


ఎవరో శత్రువులు తయారైతున్నరు తన బిడ్డ మీదికి అనిపించింది ఆ తల్లికి.

"ఆఁ... జల్దే వస్త. పాటలు కాంగనె బయలుదేర్త. వెంట శంకరం వున్నడు గద ఏం భయం లేదులే అమ్మా!" మాధవి తొందర తొందరగా బయలుదేరింది.

నాగారంలో ప్రోగ్రామ్ బాగా జరిగింది. బొడ్రాయి కాడ జనం మస్తుగ గుమిగూడారు. ఇక మాధవి ఎప్పటిలెక్కనే గజ్జ కట్టి చేతిలోని రంగుల దస్తీని ఎగరేస్తూ గొంతెత్తి గిరగిర తిరుగుతూ పాటలు పాడింది. ఏ మైక్కు లేకుంటనే ఆమె పాట మాదిగిండ్ల దాకా వినిపించింది. గొంతులో ఎక్కడా జీర లేదు. ఖంగున మోగింది. ఊరంతా మారుమోగింది. జనం ఊగిపోయారు. అలసట లేకుండ మాధవి పాట నాలుగ్గంటలు సాగింది. రాత్రి పదయిందేమో పాట చాలించింది మాధవి. అందరికి దండం పెట్టింది రెండు చేతులు జోడించి.

"గీ పాటలన్ని మీ బాగుకోసమే. మీరు మారాలె. బాగు పడాలె. మీ కుటుంబాలు సంతోషంగ వుండాలె. మీ పిల్లలు బాగ చదువుకొని పైకి రావాలె. గదే ఆరాటం నాకు! అందుకే గీ పాటలు కట్టి పాడ్తున్న" మాధవి మాటలు జనాన్ని ఊపేసాయి. ఒక్కరూ కల్లు కాంపౌండు దిక్కుగాని సారా విస్కీల దుకాణాల పక్కకి గాని పోకుండా ఇండ్లకు చేరుకున్నారు. చుట్టుబీడీ గుట్కా దేని దిక్కు వాళ్లకు కుతి వేయలేదు.

మాధవి గజ్జె విప్పింది. దస్తీ మడతపెట్టి బ్యాగులో వేసుకుంది. బ్యాగును భుజానికి తగిలించుకుంది. బయలుదేరింది. వెంట శంకరం వున్నాడు. ఆమె స్నేహితుడు. ఆమె అండ దండ. శంకరంతో మాట్లాడుతూ నాగారం యువకులిద్దరు వెంట నడిచారు. మాట్లాడుకుంటూ నలుగురూ బాట పొంటి నడుస్తున్నారు. ఎండాకాలం అది. చల్లగాలి వీస్తుంది. బాటకు అటుఇటూ బండరాళ్లు దూరంవరకూ వ్యాపించి వున్నాయి. "ఈ బండరాళ్ల నడుమ ఏం వ్యవసాయం నడుస్తది!" అంది మాధవి పక్కనే నడుస్తున్న యువకునితో. మరో యువకుడు శంకరంతో వాళ్ల వెనుక నడుస్తున్నాడు. వేగంగా పడ్తున్నాయి వాళ్ల అడుగులు. "నాలుగడుగులు ఎంతల చేరుకుంటం భయమేం లేదు" అని ఊరివాళ్లు ఆ రాత్రి అక్కడే ఆంగమంటున్నా బయలుదేరింది మాధవి. అదంతా ఆమెకు అలవాటే. తెల్లవారి పిల్లలు స్కూలుకు పోతారు. తన తల్లి ఏ పనీ చేయలేదు. తను లేకపోతే నడవదు. అందరూ గబగబ నడుస్తున్నారు. నాగారం దాటి చాలా దూరం వచ్చేసారు. ఇంక



కొంచెంసేపట్లో బోనగిరి చేరతారు. బోనగిరి కొండ ఎత్తుగా నల్లగా కన్పిస్తున్నది. బోనగిరి పొలిమేరలో వున్నారు. అంతే...

మసక వెన్నెల్లో నల్లగా వున్న బండరాళ్లు వెనుకనుంచి నలుగురు మనుషులు మెరుపుల్లా దూసుకవచ్చారు. వాళ్ల నటకాయించారు. నలుగురి చేతుల్లో తల్వార్లు. మసక వెన్నెల్లో తెల్లనాగుల్లా. ముందు మాధవి! వెనుక యువకులు! వచ్చినవాళ్లు పిడుగుల్లా శంకరం ఇద్దరు యువకుల మీద పడ్డారు. వాళ్లను అక్కడికక్కడే నరికేసారు. వాళ్లు నోరెత్తడానిగ్గాని ఎదిరించడానిగ్గాని పారిపోవడానిగ్గాని సందు దొరకనే లేదు. అంతా లిప్తలో జరిగిపోయింది! ముగ్గురు అక్కడే కూలిపోయారు. రక్తం ఎర్రగా మడుగులు కట్టింది. మాధవికి ఆలోచించే సమయమే లేదు. ఎట్లనో అట్ల వాళ్లను తప్పించుకొని బండరాళ్లవైపు ఉరికింది. ఆమె వెంట ఒకడు కత్తితో పరిగెత్తాడు. కొద్దిగ దూరంలోనే ఆమె పోనీటెయిల్ కట్టిన వెంట్రుకలను దొరికించుకున్నాడు. దగ్గరగా గుంజి పొట్టలో బలంగా పొడిచాడు. మాధవి అతని పట్టును విడిపించుకుంది. పరిగెత్తింది. ఆమెను వెంటాడుతూ అతడూ పరిగెత్తాడు. రాయి తగిలి మాధవి కింద పడిపోయింది. ఒగరుస్తూ వుంది. అతడు ఆమె జుట్టు పట్టి పైకి లేపాడు. మాధవి అతని పట్టును విడిపించుకోవడానికి రెండు చేతులు ఎత్తింది. అతడు బలంగా కత్తిని దూసాడు. రెండు చేతులు తెగాయి. అతని పట్టు సడలింది. మాధవి లేచి పరిగెత్తింది. తడబడుతూ వుంది. ఎక్కువదూరం ఉరకలేకపోయింది. అతడు వెనుకనే పరిగెత్తి వచ్చాడు. మాధవి నడుముకు ఒక చేయి చుట్టేసి పట్టుకున్నాడు. మాధవి గాలిలోకి లేచింది. అతడు కత్తిని బలంగా విసిరాడు. మాధవి రెండు కాళ్లు తెగాయి. మాధవి కూలబడిపోయింది. ఆమె కండ్లు తెరిచే వున్నాయి. అతడి వైపు నిప్పులు కక్కుతున్నాయి. తీక్షణంగా పాట అందుకుంది మాధవి. ఆమె గొంతు ఖంగున మోగింది.

నలుదిశలా ఆమె పాట గాలితోపాటు వ్యాపించింది. అతడు ఉగ్రుడైపోయాడు. గుడ్లురిమాడు. కోపంగా ఎడమచేత్తో మాధవి నెత్తి మీద వెంట్రుకలు పట్టుకున్నాడు. మాధవి గొంతెత్తి పాడుతూనే వుంది. అతని కండ్లు రక్తం కక్కుతున్నాయి. కుడిచేతిలోని కత్తిని ఎత్తి మాధవి మెడమీద ఒక దెబ్బ వేసాడు. మాధవి తల తెగి అతని ఎడమచేతిలోకి వచ్చింది. వెర్రి ఎత్తినవాడిలా అతడు బోనగిరివైపు పరిగెత్తాడు. అతను అనుచరులూ అతని వెంట పరిగెత్తారు. కొంతదూరం పరిగెత్తాక ఆ ముగ్గురు అతన్ని పట్టుకున్నారు.

"ఆ తలకాయ పారెయ్యిరా!" అరిచారు. అంతే అతడు చేతిలో వున్న రక్తం కారుతున్న మాధవి తలకాయవైపు చూసాడు. వెంటనే బలంగా విసిరేసాడు. నలుగురు ఊరివైపు పరిగెత్తారు. చీకట్లో మాయమైపోయారు.

రాత్రి జరిగిన భీభత్సమంతా తెల్లవారి బయటపడ్డది. పులిమాధవిని చంపారు ఎవరో అనే వార్త అగ్నిజ్వాలల్లా వ్యాపించింది. మాధవి చేతులొకచోట కాళ్లు ఒకచోట మొండెం ఒకచోట ఇక తల ఎక్కడో గుట్ట మీద దొరికాయి. ఈ భీభత్సం జనాన్ని భయభ్రాంతుల్ని చేసింది. ఇంత దారుణంగా ఎవరూ హత్య చేసింది! జనం దుఃఖానికి కట్టు వెయ్యడం కష్టమైంది. వాళ్ల ఆవేశాన్ని చల్లార్చడం ఎవరికీ చాతకాలేదు.

పోలీసులు మాధవి శరీర ఖండాలను ఒకచోట చేర్చి పోస్టుమార్టం చేసారు. శంకరం, ఇద్దరు యువకుల శవాలనూ పోస్టుమార్టం చేసి వాళ్ల వాళ్ల బంధువులకిచ్చారు. మాధవి శరీరఖండాలున్న గోనె సంచిని ఆమె తల్లికిచ్చారు. తల్లి దుఃఖానికి అవధుల్లేవు. జనం సముద్రంలాగా హోరెత్తారు. లారీల్లో బస్సుల్లో కారుల్లో రైళ్లల్లో వచ్చి చేరారు. పులి మాధవి పాడెకు అటుపక్క యిటుపక్క జనం ముంచెత్తారు. ఏడుస్తూ పాటలు పాడుతూ పులి మాధవిని సాగనంపారు.

పులి మాధవి లేదు! పులి మాధవిని హత్యచేసారు. మాధవి పోయింది. పులి ఒరిగింది! జనం ఏడ్చారు. గుండెలు గుద్దుకొని ఏడ్చారు.

మళ్ళా పులిమాధవి పుట్టుకొచ్చేవరకు ఎన్ని యేండ్లు అవుతుందో! ఎన్ని యుగాలవుతుందో! అసలు యీ భీభత్సానికి భయపడి మరో పులి మాధవి పుడ్తుందా? అందరి గుండెల్లో లేచిన ప్రశ్న అదే!

పులి మాధవిని ఆమె వెంటవున్న ముగ్గురు యువకులనూ హత్య చేసిందెవరో బయట పడలేదు. ఎన్నాళ్లయినా పోలీసులు ఆ చిక్కుముడిని విప్పలేకపోయారు! విప్పలేరు కూడా! ■

## కళాతపస్వి కొత్త తపస్సు

కళాతపస్వి అనగానే దర్శకుడు కె. విశ్వనాథ్ తప్ప మరొకరు స్ఫురించరు. ఆ ఐదక్షరాల పదానికి అంతటి పవరు. రచయితగా, దర్శకుడుగా అఖండకీర్తిని ఆర్జించుకున్న విశ్వనాథ్, ఇవాళ నటుడు కూడా. 'శుభసంకల్పం'లో ముందు శివాజీగణేశన్‌ను అనుకున్నారా పాత్రకు. చివరికి అది విశ్వనాథ్ చేసి అశేషాంధ్రజనవాహినినీ మెప్పించారు. 'ద్రోహి'లో విలన్ పాత్ర కూడా చేసి తలలూపించారు. ప్రస్తుతం బాలీవుడ్ దర్శకనిర్మాత రాజ్‌కుమార్ సంతోషి తీస్తున్న చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారంటే తెలుగు వారు నిజంగా గర్వించదగ్గ దర్శకుడు విశ్వనాథ్. 'బధాయీ హో బధాయీ' హిందీ చిత్రంలోనూ నటించిన కళాతపస్వి, అక్కడ కూడా మళ్లీ అవకాశాలొస్తే తప్పక చేస్తానంటున్నారు.

ఎస్.